ప్రజాశక్తి

బుధవారం 3 మే 2023 | 5 | అనంతపురం

దాచూరి రామిరెడ్డికి నివాళి అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

'దాచూరి' పోరాట స్ఫూర్తి ఆదర్శం

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నివాళి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై దాచూరి రామిరెడ్డి పోరాటం నేటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి కోటేశ్వరప్ప తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఆధ్వర్యంలో దాచూరి రామిరెడ్డి ఏడవ వర్ధంతి సభను అనంతపురం జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు లింగమయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోటేశ్వరప్ప ప్రసంగించారు. ఉపాధ్యాయులు సమాజంలో తలెత్తుకుని తిరిగేలా చేసిన మహనీయుడు దాచూరి రామిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాన్ని రాష్ట్రంలోనే కాకుండా కలిసివచ్చే ఇతర రాష్ట్రాలల్లోనూ నిర్మించారని చెప్పారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.గోవిందరాజులు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి ఉపాధ్యాయ వత్తితో పాటు వైద్యవత్తి కూడా నేర్చుకుని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఎటువంటి క్లిష్ట సమయంలో అయినా పోరాటాలను చేసి ఫలితాలను తీసుకొచ్చారన్నారు. ఆయన స్ఫూర్తితోనే ఈనాడు ఉద్యమ సంఘంగా యుటిఎఫ్ కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.గోవిందరాజులు, అధ్యక్షులు రమణయ్య, సీనియర్ నాయకులు జిలాన్, గంగాధర, శేషప్ప, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఐపిఎల్ జూదం..!

క్రికెట్... ఒకప్పుడు జెంటిల్‌మెన్ క్రీడ. ఎంతో క్రీడా స్ఫూర్తితో అందరూ చూసే వారు. దేశానికి ఆడుతున్న జట్టు గెలిస్తే చూసేవారే గెలిచినంత సంబరాలు చేసుకునే వారు. ఒకరకంగా చెప్పాలంటూ క్రికెట్ ఆటగాళ్లను ఇంటి సభ్యులుగా ఆరాధించే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఈ ఆటకు జూదం అనే భూతం పట్టుకుంది. క్రికెట్ ఆటగా కాకుండా జూదంగా మారిపోయింది. ముఖ్యంగా ఐపిఎల్ సీజన్ వచ్చిదంటే ఈ వికృత జూదక్రీడ మరింత అధికంగా అవుతోంది. యువత ఈ బెట్టింగ్‌ల మాయలో పడి అప్పులఊబిలో కూరుకుపోతున్నారు. ఆన్‌లైన్‌లోనూ జూదాలు అందుబాటులో ఉండడంతో చాలా మంది దీనికి బానిసలై సరస్వాన్ని కోల్పోతున్నారు. పోలీసులు దీనిపై నిఘా ఉంచినా దీనిని నియంత్రించలేని పరిస్థితి ఉంది.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టర్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో చాలా మంది క్రీడాకారులు ఉన్నారు. ముఖ్యంగా క్రికెట్ ప్రేమికులు ఎక్కువ. క్రికెట్ మ్యాచ్ వస్తే టీవీలకు అతుక్కుపోయి ఆ ఆటను చూస్తూ ఆస్వాదిస్తారు. కుటుంబం అంతా కలిసి చూసే ఆట క్రికెట్. మారిన పరిస్థితుల దృష్ట్యా క్రికెట్ ఆటగా మర్చిపోయి జూదంగా మారింది. ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్‌లో జోరుగా బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొందరు బుకీల అవతారం ఎత్తి దీనిని నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని వారి నుంచి డబ్బులు గుంజేస్తున్నారు. ఒక్కసారి దీనికి అలవాటు పడిన వారు అందులో కూరుకుపోయి అప్పులపాలు అవుతున్నారు. ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు, వ్యాపారులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎక్కువగా ఈ బెట్టింగ్‌లు ఆడుతున్నట్లు తెలుస్తోంది.

బంతిబంతికీ బెట్టింగ్..

బెట్టింగ్‌లో అనేక రకాల పద్ధతులను అవలంభిస్తున్నారు. గతంలో మ్యాచ్‌లో ఎవరు గెలుస్తారన్న దానిపై మాత్రమే బెట్టింగ్ జరిగేది. ఐపిఎల్ వచ్చాక బెట్టింగ్‌లోనూ కొత్త పద్ధతులు వచ్చాయి. బంతిబంతికీ బెట్టింగ్ కాసే అవకాశాలను కల్పించారు. మ్యాచ్‌లో ఎవరు గెలుస్తారు.? ఎన్ని పరుగులు సాధిస్తారు..? స్కోర్ సరి సంఖ్య వద్ద నిలుస్తుందా..? బేసి సంఖ్య వద్ద నిలుస్తుందా..? ఎక్కువ పరుగులు ఎవరు చేస్తారు..? వికెట్లు ఎవరు ఎక్కువ తీస్తారు.? ఇలా ఒక్కటేమిటి బంతిబంతికీ బెట్టింగ్ కాస్తున్నారు. పదులు, వందలు కాదు... వేలు, లక్షల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్‌లోనూ బెట్టింగ్‌లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. సెల్‌ఫోన్ల ద్వారానే ఈ బెట్టింగ్‌లు ఆడేస్తున్నారు. ఇలా బెట్టింగ్‌కు బానిసైన వారు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు.

పోలీసుల కళ్లు గప్పి...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్‌పై పోలీసులు పెద్ద ఎత్తున దృష్టి సారించారు. ఐపిఎల్ ప్రారంభ సమయంలోనే బెట్టింగ్‌లు ఆడేవారికి హెచ్చరికలు జారీ చేశారు. బెట్టింగ్ ఆడితే అరెస్టు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుటామని పోలీసు ఉన్నతాధికారులు తెలియజేశారు. అయినా వీరి హెచ్చరికలను బేఖాతర్ చేసి బెట్టింగ్‌లు ఆడతున్నారు. సాంకేతికతను ఉపయోగించి, పోలీసులకు అనుమానం రాకుండా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. గతంలో చాలాసార్లు బెట్టింగ్ జూదరులను పోలీసులు అరెస్టు చేసి, కటకటాల వెనక్కి పంపారు. గతేడాది అయితే అంతర్‌రాష్ట్ర క్రికెట్ బుకీని అనంతలో అరెస్టు చేశారు. ఇలా ఓ వైపు పోలీసుల అరెస్టులు జరుగుతున్నా బెట్టింగ్ మాత్రం అదుపులోకి రావడం లేదు. వైరస్‌లా విస్తరిస్తున్న ఈ క్రికెట్ బెట్టింగ్‌పై పోలీసులు పూర్తి స్థాయి నిఘా ఉంచి నియంత్రించకపోతే భవిష్యత్తులో దీని బారిన పడి అనేక మంది వారి జీవితాలను నాశనం చేసుకునే ప్రమాదం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు.

విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంచాలి

ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి

ఆన్‌లైన్‌లో మాట్లాడుతున్న హేమచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

సాంకేతిక విద్యార్థులకు సామాజిక బాధ్యతనూ పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె. హేమచంద్రారెడ్డి సూచించారు. జెఎన్‌టియు విసి కాన్ఫరెన్స్ హాలులో సాంకేతిక విద్యార్థులు సమాజ అభ్యున్నతికి గ్రామాలకు వెళ్లి ఏవిధంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలన్న అంశాలపై వర్చువల్ సమావేశాన్ని విసి రంగజనార్ధన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక బాధ్యత కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సమాజ అభ్యున్నతిలో విద్యార్థుల పాత్ర ఎక్కువగా ఉంటుందన్నారు. సమాజం పట్ల వారి బాధ్యతను గుర్తెరిగి సమాజ సేవా ధక్పథం అలవరుచుకునేలా చేయవలసిన బాధ్యత ఆధ్యాపకులపై ఉందన్నారు.ఉన్నత చదువుల చదవటమే కాకుండా సమాజ సేవ చేయటం తప్పనిసరి అన్నారు. ఈ భావ ప్రతి విద్యార్థిలోనూ కలగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విద్యార్థుల సమాజసేవ అంశం విజయవంతం కావాలంటే అందరం కలిసి విద్యార్థులకు తగిన విధంగా దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో రెక్టార్ ఎం.విజయ కుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, వి.సుమలత, ఈశ్వర రెడ్డి, కేశవరెడ్డి, సురేష్ బాబు పాల్గొన్నారు.

వాటర్ బాటిల్ ఇవ్వలేదని

పింఛన్ నిలిపేశారు..!

వికలాంగుడిపై కౌన్సిలర్ భర్త అక్కసు

ప్రజాశక్తి-గుత్తి

తనకి వాటర్ బాటిల్ ఇవ్వలేదన్న కోపంతో ఓ కౌన్సిలర్ భర్త లబ్ధిదారునికి ఏకంగా సామాజిక భద్రత పింఛన్ నిలిపివేసి తన అక్కసును వెల్లగక్కారు. గుత్తి మున్సిపాల్టీలో చోటు చేసుకున్న ఈఘటన తీవ్ర విస్మయానికి గురి చేసింది. ఇందుకు సంబంధించి బాధితుడు బ్రహ్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... వారం రోజుల క్రితం తాడిపత్రి రోడ్డులోని తురుబ్బాకుంట వద్ద తాగునీటి పథకం కోసం బోరు వేస్తున్నారు. 17వ వార్డు కౌన్సిలర్ మహబూబ్‌బీ భర్త దస్తగిరి అక్కడ ఉండి తనకు వాటర్ బాటిల్ కావాలని సమీపంలోని బ్రహ్మయ్య ఆచారి అనే వికలాంగుడి దుకాణంలో చెప్పాడు. బ్రహ్మయ్య ఆచారి వాటర్ బాటిల్ తీసుకుని దస్తగిరికి ఇచ్చాడు. ఆ బాటిల్ తనకువద్దని కంపెనీకి చెందిన వాటర్ బాటిల్ కావాలని దస్తగిరి డిమాండ్ చేశాడు. తాను విక్రయించేది లోకల్ వాటర్ బాటిల్ అని బ్రహ్మయ్య చెప్పాడు. దీంతో దస్తగిరి కోపంగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అది మనసులో పెట్టుకున్న దస్తగిరి ఈనెల బ్రహ్మయ్యకు రావాల్సిన వికలాంగుల పింఛన్‌ను నిలిపేయాలని వాలంటీర్ వినోద్‌కు హుకుం జారీ చేశాడు. దీంతో వాలంటర్ పింఛన్ సొమ్ము లబ్ధిదారుడికి అందజేయలేదు. పింఛన్ డబ్బు ఇవ్వకపోవడంతో మంగళవారం నాడు బ్రహ్మయ్య కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సిలర్ భర్త దస్తగిరిని నిలదీశారు. ఇందుకు పింఛన్ ఇచ్చేది లేదని వారిపై దస్తగిరి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు లబ్ధిదారుడు, కుటుంబ సభ్యులు వాపోయారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌ను ఫోన్లో వివరణ కోరగా ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. ఈ విషయం వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్‌పీరాకు తెలియడంతో ఆయన కలుగజేసుకుని లబ్ధిదారుడికి పింఛన్ అందించే ఏర్పాటు చేశారు.

గడువులోపు పనులు పూర్తి చేయండి

అనంతసాగరం చెరువు సుందరీకరణకు ప్రతిపాదనలు పంపండి : కలెక్టర్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు నిర్ణీత గడువు లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, హెచ్‌ఎల్‌సి, మైనర్ ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఏపీఎంఎస్ఐడిసి ఎస్ఈలతో వారి శాఖలలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి శాఖలలో చేపడుతున్న పనుల ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనర్ ఇరిగేషన్ శాఖ పనులపై సమీక్షిస్తూ, మైనర్ రిపేర్లకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఇందులో అత్యవసరమైన పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపితే ఉన్నతాధికారులతో చర్చిస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి అనంత సాగరం చెరువు సుందరీకరణ పనులు చేపడతామని వారు ముందుకు వచ్చారని, అందుకు సంబంధించి ఉన్నతాధికారులతో మాట్లాడాలన్నారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. వానలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పనులను అనుకున్న సమయంలోపు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రిచే గుర్తింపు పొందిన పనులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. మనబడి నాడు-నేడు పనులకు ప్రాధాన్యతను ఇచ్చి జూన్ 10వ తేదీలోగా వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖలో జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు అన్ని టెండరు ప్రక్రియ పూర్తీ చేసి, నిర్ణీత గడువు లోపు పూర్తిచేయాలని సూచించారు. నాబార్డ్ కింద చేపట్టిన 9 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నిర్మాణాలు ఒక ఏరియా హాస్పిటల్ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, హెచ్‌ఎల్‌సి ఎస్ఈ రాజశేఖర్, డీఈఈలు, పిఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, కార్యనిర్వాహక ఏపీఎస్ఎమ్ఐడిసి డిఈఈలు శ్రీనివాసుల నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.చంద్రానాయక్

పంటనష్టం అంచనా నివేదికలు పంపండి

12లోపు కస్టమర్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్

ప్రజాశక్తి-అనంతపురం

రెండు నెలలుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలకు సంబంధించిన నివేదికలను రాష్ట్ర కేంద్రానికి పంపాలని వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్ సూచించారు. ఈమేరకు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం అమలులో జిల్లా పురోగతిపై ఆరాతీశారు. ఈనెల 12వ తేదీ లోపు కస్టమ్ హైరింగ్ సెంటర్లు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అలాగే ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి, నష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. అలాగే పిఎం కిసాన్ ఇకెవైసి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు మరియు విత్తనాలు పంపిణీ ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.చంద్రానాయక్, డివిజన్ ఎడిఎలు వెంకటరాముడు, యల్లప్ప, పద్మజ, లక్ష్మానాయక్, నారాయణ నాయక్, సాంకేతిక వ్యవసాయ అధికారులు రాకేష్‌నాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, వెంకటకుమార్, వెంకటేశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే మున్సిపాలిటీకి అగ్రస్థానం

కౌన్సిల్ సమావేశంలో ఛైర్‌పర్సన్ లింగం నిర్మల - వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా..

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది సమష్టిగా కృషితోనే ధర్మవరం మున్సిపాలిటీ అభివద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందని ఛైర్‌పర్సన్ లింగం నిర్మల పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ భవనంలో మంగళవారం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. తొలుత అజెండాలోని ప్రధాన అంశాలను మున్సిపల్ సిబ్బంది చదవి వినిపించగా సభ్యులంతా వాటిపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలపై కౌన్సిలర్లు గళం వినిపించారు. అలాగే శివారు కాలనీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. అనంతరం ఇటీవల విధి నిర్వహణలో గాయపడిన పారిశుధ్య కార్మికుడు లింగన్న చికిత్సకు రూ. 1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని కౌన్సిలర్ గజ్జల శివ తెలుపగా కౌన్సిలర్లు వేముల జయరామిరెడ్డి, చందమూరి నారాయణరెడ్డి, గజ్జల శివ, జేసీబీ రమణ, తేజ నెల జీతం అందజేస్తామని ప్రకటించారు. కాగా సమావేశం చివరలో ఛైర్‌పర్సన్ లింగం నిర్మల తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేస్తున్నానని చెబుతూ రాజీనామా లేఖను అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డికి అందజేశారు. రెండేళ్ల తన పదవీ కాలంలో సహకరించి అభివద్ధి పనుల్లో భాగస్వామ్యులైన కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బందికి కతజ్ఞతలు తెలిపారు. ఆడవారంటే వంటింటి కుందేలుగా ఉండకుండా ఉన్నత పదవులు అలంకరించాలన్న ఆకాంక్షతో తనకు అవకాశమిచ్చిన ఎమ్మెల్యే కేతిరెడ్డికి రుణపడి ఉంటానన్నారు. కౌన్సిల్ సభ్యులు మాసపల్లి సాయికుమార్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, తదితరులు ఛైర్‌పర్సన్‌గా లింగం నిర్మల మున్సిపాలిటీ అభివద్ధికి చేసిన కషిని కొనియాడారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్లు ఎర్రగుంట భాగ్యలక్ష్మి, పెణుజూర నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డితో పాటు కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రాజీనామా పత్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డికి అందజేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ లింగం నిర్మల

కుట్రలు, కుతంత్రాలకు బెదరం..

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బెదిరేది లేదని, వచ్చే ఎన్నికల్లోనూ తప్పకుండా వైసిపి అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని 14వ డివిజన్‌లో కార్పొరేటర్ అబూసాలెహా, మేయర్ మొహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వం, ఏ రాష్ట్రంలో అందించని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.600 కోట్లతో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టామన్నారు. దీంతో తమ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం ఉందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి నాయకులు అమరావతి కథలు చెప్పుకుంటూ కాలయాపన చేశారని విమర్శించారు. ఆ ఐదేళ్లలో ఎలాంటి సంక్షేమం, అభివృద్ధి చేయకపోవడం వల్లే ప్రజలు వైసిపిని ఆదరించారన్నారు. ప్రస్తుతం కూడా ప్రజలు జగన్ నాయకత్వం వైపు ఉన్నారన్నారు. గ్రహించే ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేసి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ ఛైర్‌పర్సన్ మంజుల, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు గౌస్‌బేస్, శ్రీనివాసులు, భూమిరెడ్డి జాహ్నవి, వక్ఫ్‌బోర్డు జిల్లా ఛైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, వైసిపి నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, లక్ష్మన్న, వైసిపి బీసీ విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ రమేష్‌గౌడ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లా బేగ్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎగ్గుల శ్రీనివాసులు, యువజన విభాగం నగర అధ్యక్షుడు వాసగిరి నాగ్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మురుగునీటి కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

మహిళలపై దాడులను అరికట్టాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహిళలపై సాగుతున్న శ్రమ దోపిడీ, పితృస్వామిక పీడన, అణచివేతలు, దాడులను అరికట్టాలని స్త్రీ విముక్తి సంఘటన అధ్యక్షురాలు సి.విజయ, ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి డిమాండ్ చేశారు. ఈనెల 9, 10వ తేదీల్లో నగరంలోని జిఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న స్త్రీ విముక్తి సంఘటన మహాసభలకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సమస్యలపై స్త్రీ విముక్తి ఘటన నిరంతరాయంగా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన ఉపాధ్యక్షురాలు ఎస్.లలితకుమారి, కోశాధికారి పి.కొండమ్మ, కార్యవర్గ సభ్యులు కె.అజిత, జిల్లా నాయకురాళ్లు మల్లీశ్వరి, ప్రమీల, రాధ, శ్రీలక్ష్మి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్లను విడుదల చేస్తున్న మహిళా నాయకురాళ్లు

ఆదిరెడ్డి పరదేశీనాయుడుకు డాక్టరేట్

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ట్యూటర్‌గా, వైద్య సూక్ష్మజీవ శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఆదిరెడ్డి పరదేశీనాయుడు చెన్నైలోని భారత్ యూనివర్సిటీ నుంచి మంగళవారం పిహెచ్‌డి పట్టా పొందారు. 2016 జూలైలో మద్రాసులోని భారత్ యూనివర్సిటీ లో పీహెచ్‌డిలో ప్రవేశం పొందగా మే 2న పబ్లిక్ వైవా పరీక్ష నిర్వహించి అర్హత సాధించడంతో పట్టా అందించారు. అదిరెడ్డి పరదేశీనాయుడుకు గైడ్‌గా చెన్నైలోని శ్రీబాలాజీ మెడికల్ కళాశాల మైక్రో బయాలజీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ చిత్రలేఖ సాయికుమార్ వ్యవహరించారు. ఈయన 'డెంగీ వ్యాధిపై కంపారిజన్ ఆఫ్ నాన్ స్ట్రక్చరల్ ప్రోటీన్-1 అంటిజన్ డిటెక్షన్ బై ఇమ్మునో క్రోమటోగ్రఫీ టెస్ట్ అండ్ ఎంజైమ్ లింక్డ్ ఇమ్మునో సార్బెంట్ అస్సే అండ్ కొరిలేషన్ విత్ రియల్ టైమ్ పాలిమేరస్ చైన్ రియాక్షన్ ఫర్ ఎర్లీ డయాగ్నోసిస్ ఆఫ్ డెంగీ విత్ సీరో టైపింగ్ అండ్ కో ఇన్ఫెక్షన్స్ ఆఫ్ డెంగీ ఇన్ అండ్ అరౌండ్ అనంతపురం డిస్ట్రిక్ట్' అనే అంశంపై పరిశోధనలు చేసినందుకు పిహెచ్‌డి ప్రదానం చేశారు.

డాక్టరేట్ అందుకుంటున్న ఆదిరెడ్డి పరదేశీనాయుడు

అనాథాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి- నార్పల

శివకృష్ణ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బొందలవాడ శివకృష్ణచౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని సత్యసాయి అనాథాశ్రమంలో మంగళవారం అన్నదానం చేశారు. ముందుగా చిన్నారులతో కేక్ కోసి పంచిపెట్టారు. అలాగే కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి 101 కొబ్బరికాయలు సమర్పించారు. తర్వాత ట్రస్టు ద్వారా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివన్న చిత్రాలతో కూడిన ప్లేకార్డ్స్ చేత పట్టుకుని శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని బొందలవాడ, గొల్లపల్లి, కేశేపల్లి, నడిమిదొడ్డి, నరసాపురం, రంగాపురం, గూగూడు, బండ్లపల్లి, పులసలనూతల, కర్ణపుడికి, వెంకటాంపల్లి గ్రామాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లగినేని నాగరాజు, బాబాఫక్రుద్దీన్, మదార్ వలి, కరుణాకర్, మహేష్, పురుషోత్తం, బాషా, రామాంజి, మస్తాన్, గిరీష్, బ్రహ్మ, శ్రీనివాసులు, చంద్ర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో కేక్ కోస్తున్న చిన్నారులు

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలు పెంపు హర్షణీయం

ప్రజాశక్తి-అనంతపురం

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 60 విడుదల చేయడం హర్షణీయమని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జెఎసి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం నగరంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్, కమిషనర్ నివాస్, ఛైర్మన్ దయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి సుజాత, డిపిఎంఓ చెన్నకేశవులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోసెస్ ప్రభాకర్, సూపరింటెండెంట్ భాస్కర్‌రెడ్డి, ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కిషోర్, ఎన్‌జిఒ నగర శాఖ, ఎన్‌హెచ్‌ఎం జెఎసి గౌరవాధ్యక్షులు శ్రీధర్‌బాబు, అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది ఖాదర్, సుదర్శన్‌రెడ్డి, కుమార్, మాలతీ, తులసి, రేవతి, ప్రేమ్, శశికళ, సాయిప్రసాద్, నాగరాజు, ప్రశాంత్, నారాయణ స్వామి, మారుతి, శివ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కోసం సంబరాలు చేసుకుంటున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగ సంఘం నాయకులు, ఉద్యోగులు

మాజీ ఎమ్మెల్యే వశికేరి గోపీనాథ్‌కు నివాళి

ప్రజాశక్తి-ఉరవకొండ

దివంగత మాజీ ఎమ్మెల్యే వశికేరి గోపీనాథ్ వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు మంగళవారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో నిస్వార్థ ఫౌండేషన్, అభయ ఫౌండేషన్ సంయుక్తంగా సూపర్-60 కార్యక్రమం కింద శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపీనాథ్ ఎమ్మెల్యేగానే కాకుండా ప్రజా నాయకుడిగా ఈ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ కుటుంబ సభ్యులు వశికేరి శివ, పంచాయతీ పాలకవర్గ సభ్యుడు వశికేరి మల్లికార్జున, నిస్వార్థ ఫౌండేషన్ నిర్వాహకులు జైకిసాన్ ఓబులేసు, రజిత, శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న వసికేరి గోపీనాథ్ కుటుంబ సభ్యులు

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT -Tender Notice.

1	Tender Notice No.	58/23-24 to 77/23-24/General Funds/TO,78/CMDF/23-24 to 85/CMDF/23-24, 86/15 th FC/23-24 To 99/15th FC/23-24/ & 100/NCAP/2023-24
2	Scope of Work	CC Roads & Drains & Culverts. Construction of Community Hall , Class rooms, Development of Parks, LED Lights. Garbage Collection, Hire Vehicles.
3	Estimate Cost Ranging	Rs. 1.80 to Rs.65.00 Lakhs
4	Tender Notice No.	35/GGMP/2023-24 to 54/GGMP/2023-24 To
5	Scope of Work	Up gradation of CC Roads & Construction of CC Drains & Culverts,
6	Estimate Cost Ranging	Rs. 1.00 to 15.00 Lakhs

Note: The details of tender may be seen on e-procurement market Place available @ htpps://tender.apeprocurment.gov.in

Sd/-Commissioner
Municipal Corporation,
Anantapuramu

మీ దీవెనలు జగనన్నకు ఉండాలి

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సిఎం జగన్‌కు మీ దీవెనలు అందించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కోరారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ సచివాలయం-3 పరిధిలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా సిఎం జగన్ మన రాష్ట్రంలో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వంలో ఏవైనా పథకాలు అమలు కావాలంటే ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసుకోవాలన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక కేవలం అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామన్నారు. అందరి మేలు కోరుతున్న సిఎం జగన్‌ను మరోమారు ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం అనారోగ్య, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, వైస్‌ఎంపిపిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఛైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

'మా నమ్మకం నువ్వే జగన్'కు విశేష స్పందన

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

జగనన్న నువ్వే మా నమ్మకం.. మా భవిష్యత్తు కార్యక్రమానికి నియోజకవర్గంలో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'జగనన్నే మా భవిష్యత్తు' అనే నినాదంతో ఏప్రిల్ 7 తేదీ నుంచి 29 వరకు 23 రోజులపాటు నియోజకవర్గంలోనూ మెగా పీపుల్స్ సర్వే చేపట్టామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 86,635 కుటుంబాలకు 76,899 కుటుంబాలను కలిసి జగనన్న పాలన, సంక్షేమ పథకాలపై అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. ఇందులో 59 వేల కుటుంబాలు మిస్డ్‌కాల్స్ ఇచ్చారన్నారు. ఈ సర్వేలో ప్రజలంతా సీఎం జగన్మోహన్ రెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఒకవైపు దుష్టచతుష్టయం ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మడం లేదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్లు తేజోనాథ్, ఆసీఫ్, భరత్‌రెడ్డి, రాచనగౌడ్, దేవేంద్ర, దుద్దేకుంట రామాంజనేయులు, వైస్ ఎంపిపి నరసింహులు, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు బసవరాజు, మాజీ ఎంపిపి ఎసి ఎర్రిస్వామి, పెన్నహోబిలం మాజీ ఛైర్మన్ అశోక్‌కుమార్, నెరిమెట్ల సర్పంచి యోగేంద్రరెడ్డి, నాయకులు రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, సామానాయక్, బ్యాళ్ల ప్రసాద్, వేమన్న, వడ్డే ఆంజనేయులు, జోగి భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

'మానమ్మకం' పోస్టర్లను చూపుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ

అరకటవేముల సచివాలయం తనిఖీ

పుట్లూరు : మండల పరిధిలోని అరకటివేముల గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఒ యోగానందరెడ్డి మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా బయోమెట్రిక్ అటెండెన్స్, స్పందన రిజిస్ట్రర్లను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పథకాలపై సిబ్బందితో సమీక్షించారు. తర్వాత నూతన సచివాలయం, ఆర్‌బికె, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాలను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశావర్కర్ల నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు : ఆశా కార్యకర్తల మండల మహాసభ సుభద్రమ్మ అధ్యక్షతన మంగళవారం ఆశావర్కర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా మాంభావతి, కోశాధికారిగా ఎర్రమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు జయమ్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న ఆశాకార్యకర్తలు

పెద్దాసుపత్రి వద్ద అన్నదానం

ప్రజాశక్తి-అనంతపురం

నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్‌పర్సన్ ఎన్.నిర్మలామురళి మాట్లాడుతూ ట్రస్టు సభ్యులు, ప్రవాస భారతీయులు శ్రీనివాసులు తండ్రి కురాకుల ప్రభుప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా అన్నాదానానికి సహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, కిష్టప్ప, ఓబుళపతి, చంద్రశేఖర్, సుబ్బారావు, పాపయ్య, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ట్రస్టు చైర్‌పర్సన్ ఎస్.నిర్మలామురళి

7న ఉచిత ఖత్నా

ప్రజాశక్తి-అనంతపురం

ఈనెల 7తేదీన గఫూర్ కాలనీలో ఉచిత ఖత్నా (ఒడుగులు) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాతీయ బహుళార్థక సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కెఎస్ అబ్దుల్‌రజాక్ గఫూర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గఫూర్ కాలనీలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఖత్నా కార్యక్రమం మొదలు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్దాంబాషా, షామిన, కాంచన, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీగా ఓబులేసు

ప్రజాశక్తి-ఉరవకొండ

నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్‌మెంట్ ట్రస్టు రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ నియమితులయ్యారు. ఈమేరకు నియామక పత్రాన్ని సంస్థ అధ్యక్షులు భాస్కర్‌నాయుడు తనకు పంపినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జెఎన్‌టియుకు పూర్వవిద్యార్థి రూ.10లక్షల విరాళం

ప్రజాశక్తి-అనంతపురం

1970వ సంవత్సరంతో అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదివిన పూర్వ విద్యార్థి పి.పరంధామయ్య రూ.10 లక్షల విరాళం అందజేసినట్లు విసి జి.రంగజనార్ధన తెలిపారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఈ విరాళాన్ని ప్లాటినమ్ జూబ్లీ హాస్టల్ భవన నిర్మాణం కోసం ఇచ్చినట్లు తెలిపారు. అలాగే పూర్వ విద్యార్థుల తోడ్పాటుతో విశ్వవిద్యాలయం, కళాశాల మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, జెఎన్‌టియు మాజీ ఆచార్యులు వి.శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ పి.సుజాత, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియుకు విరాళం అందజేస్తున్న దృశ్యం

మారెమ్మ అమ్మవారికి పూజలు

ప్రజాశక్తి-ఉరవకొండ

విడపనకల్ మండలం కడదరబెంచి గ్రామంలో వెలసిన మారెమ్మ అమ్మవారి దేవర నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి హాజరై అమ్మవారికి పూజలు చేశారు. ఆయన వెంట విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి, పెద్దిరెడ్డి, వైసిపి నాయకుడు కరణం భీమిరెడ్డి, సర్పంచి దేవరాజ్, వైసిపి నాయకులు సోమశేఖర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, హంపయ్య, ప్రసాద్, ఉమాశంకర్, ఎర్రన్న, ఈరన్న, కొనప్ప గారి జయరాములు, అశోక్‌రెడ్డి, సురేష్‌యాదవ్, ధనుంజయరెడ్డి, శివారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలవ్యాప్తంగా తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని తహశీల్దార్ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండలంలోని ఐకెపి కార్యాలయంలో ఓటరు జాబితాకు ఆధార్ కార్డు లింకుపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వందశాతం ఓటరు లిస్టుకు ఆధార్‌ను అనుసంధానం చేయాలన్నారు. అంతేకాకుండా మరణించిన వారు, నూతనంగా వివాహమైన వారిని చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బోగనగౌడ్, ఆర్‌ఐ బాలకృష్ణ, వీఆర్వోలు, వీఆర్‌ఏలు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాసులు

ఆస్పత్రిలో ప్రసవం సురక్షితం

బత్తలపల్లి : ప్రతి గర్భిణి ఆసుపత్రిలో ప్రసవం చేసుకొనేలా ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలని, ఏ ఆసుపత్రి తల్లీ బిడ్డకు సురక్షితమైందో తెలియజేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి ఆశా వర్కర్లను ఆదేశించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆశా వర్కర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గర్భవతులు ఆసుపత్రులలో ప్రసవించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు.

మాట్లాడుతున్న ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ నాగలింగారెడ్డి

విద్యార్థుల శాతాన్ని పెంచాలి

ఉన్నత విద్యాశాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ నాగలింగారెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

కళాశాలలో విద్యార్థుల శాతాన్ని పెంచాలని ఉన్నత విద్యాశాఖ కడప ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ నాగలింగారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు తీసుకుని కళాశాలకు రాకుండా ఉండే విద్యార్థులపై దృష్టి సారించాలన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా చూడాలన్నారు. అంతర్గత మార్కులు వేసే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రఘురామమూర్తి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

చిత్రలింగేశ్వరస్వామికి పూజలు చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

ఘనంగా చిత్రలింగేశ్వరస్వామి జాతర

ప్రజాశక్తి-కుందుర్పి

మండల పరిధిలోని మందలపల్లి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన చిత్రలింగేశ్వర స్వామి జాతర మంగళవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి కెవి.ఉషశ్రీచరణ్ పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి హసీనాబీ, ఎంపిపి కమల నాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వాల్మీకి స్టేట్ డైరెక్టర్ కె.పాలాక్షి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అతావుల్లా, బీమప్ప, పెద్దపయ్య, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

వివాహానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-శింగనమల

మండలంలోని తరిమెల గ్రామానికి చెందిన సమ్మెట గుర్రమ్మ, నల్లప్ప కుమార్తె నవనీత వివాహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మంగళవారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా దండు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థికసాయం చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సి.వెంకటేష్, నల్లప్ప, గొరక శీన, కాయల సురేష్ యాదవ్, బోయ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

రాకెట్లలో పిహెచ్‌సిలో ఆశాడే

ప్రజాశక్తి-ఉరవకొండ

మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు కీల్కారి మొబైల్ అకాడమీ వారు రూపొందించిన కీల్కారి ఆరోగ్య వైద్యసేవల కోర్సును పూర్తి చేసి సర్టిఫికెట్ పొందాలని సూచించారు. సిహెచ్‌ఒ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్‌ఎండీ.షఫీ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో ఆశాలు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీధర్, స్వర్ణలత, ఎఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

ఇకెవైసి నుంచి మినహాయించాలి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన సిఎఫ్ఎంఎస్ ఖాతాకు ఆధార్ లింక్ చేసే విషయమై మినహాయింపు కల్పించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక ఉపఖజానాధికారి శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు చాలమంది వయస్సు మీద పడటంతో నడవలేక మంచానికే పరిమితమయ్యారన్నారు. వారందరికీ ఇకెవైసి నుంచి విముక్తి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు శివప్రసాద్, తిప్పేస్వామి, మారెన్న, అంజినప్ప, ఫకృద్దీన్, ప్రకాష్‌రావు, వీరభద్రయ్య, భగవాన్‌దాసు, ప్రసాద్, చెన్నప్ప, ఓబులేసు, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉపఖజానా అధికారికి వినతిపత్రం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

సీసీ రోడ్ల పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-ఉరవకొండ

విడపనకల్ మండల పరిధిలోని ఎన్.తిమ్మాపురం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి, ఉప సర్పంచి పార్వతి మంగళవారం భూమి పూజ చేశారు. గతంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వరరెడ్డికి సీసీ రోడ్డు వేయాలని విన్నవించినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన ఆయన 8 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుశీలా ఉమాశంకర్, ఎంపిటిసి ఓబులేష్, పంచాయతీ సెక్రటరీ సోమయ్య, శిల్ప, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, శివారెడ్డి, రాముడు, ధనుంజయరెడ్డి, సురేష్‌యాదవ్, వెంకటేశులు, నెట్టికల్లు దుర్గప్ప, సుంకన్న, మాధవరెడ్డి, లాలెప్ప, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి